అక్టోబర్ 28, 2016

**<u>ది దేవీ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణకు జరిమానా విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్</u>**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లోని సెక్షన్ 47 A (1) (b) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (సహకార బ్యాంకులకు వర్తించే) ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, డైరెక్టర్లు మరియు వారి బంధువులకు రుణాలిచ్చే విషయంలో రిజర్వ్ బ్యాంక్ సూచనలు, మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు గాను **ది దేవీ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** కు రూ.1 లక్ష (ఒక లక్ష రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆ బ్యాంకుకు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, దానికి ఆ బ్యాంకు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంకు ఇచ్చిన జవాబును పరిశీలించిన పిమ్మట, ఆ బ్యాంకు నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణకు వచ్చిన రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది.

అజిత్ ప్రసాద్

ప్రెస్ రిలీజ్ : 2016-17/1062 సహాయ సలహాదారు